నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

టెట్ పరీక్షకు కట్టుదిట్టమైన బద్ధత ఏర్పాటు



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన టెట్టు పరీక్షకు పోలీస్ శాఖ తరపున గట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. ఆయన ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఉదయం 59 పరీక్షా కేంద్రాల్లో , మధ్యాహ్నం లో 78 పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.జిల్లా మొత్తం 13 రూట్లలో రూట్ మొబైల్స్ టీములు ఏర్పాటు చేశామని ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.


సాయిబాబా సేవలు మరువలేనివి :ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ మాజీ సర్పంచి సాయిబాబా సేవలు మండలానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరువలేనివని మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఎంపీపీ బరిగల సుదర్శన్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ సాయిబాబా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. సాయిబాబా పార్టీలకు అతీతంగా మండలా భివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చిన్నతనంలో మరణం గ్రామానికి కాకుండా మండలానికి తీరని లోటు అని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం మండల నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు కే నవీన్ చారి, ఉప సర్పంచ్ తిరుపతి నాయక్,మండల నాయకులు భాస్కర్ చారి, శ్రీనివాసులు, కర్ణకార్ రెడ్డి, ఆచారి,భాస్కర్ నాయక్, సురేందర్ గౌడ్, బరిగెల దన్యేలు, జగన్ గౌడ్,బరిగేల రవీంద్ర,చంద్రమౌలిచారి, శేఖర చారి,అఖిల్,ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

- ఉమ్మడి జిల్లా పోలీస్ సిబ్బంది తో భారీ బందోబస్తు
- బస్సులకు, వీఐపీ లకు వేరు వేరుగా రూట్ల వారీగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు
- ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, శ్రామికుల కృషికి కలెక్టర్ అభినందనలు



నవతెలంగాణ- కొల్లాపూర్

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కొల్లాపూర్ లోని సింగోటం కూడలి వద్ద జరుగనున్న సభాస్థలి దగ్గర అందరూ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత భారీ ప్రాజెక్టు అయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. మధ్యాహ్నం నార్లపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద కంప్యూటర్ ద్వారా స్విచ్ఆన్ చేసి అనంతరం ఇంటెక్ వద్ద జల సందర్శన పూజలు నిర్వహించి పూలు వేయడం జరుగుతుందన్నారు. కృష్ణ జలాలకు పూజలు నిర్వహించి ఉమ్మడి మహబూబ్ నగర్ లోని అన్ని గ్రామ పంచాయతీలకు కళశాల ద్వారా కృష్ణ జలాన్ని ఎంపీడీఓ ల ద్వారా పంచాయతీ సెక్రటరిలు, సర్పంచులకు అందించడం జరుగుతుందన్నారు. కళశాలలో ఇచ్చిన జలాలతో గ్రామాల్లోని దేవతల కాళ్ళు కడిగి అభిషేకం చేస్తారని తెలిపారు. అనంతరం సింగోటమ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలియజేశారు. వచ్చిన ప్రజలు అందరికీ ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యాలను భారీ ఎల్. ఈ.డి స్క్రీన్ ల ద్వారా బహిరంగ సభలో అందరికి కనిపించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుండి బస్సు ద్వారా వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. తాగునీరు, కూర్చోడానికి కుర్చీలు, మొబైల్ మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. బస్సులకు, వీఐపీ లకు వేరు వేరుగా రూట్ల వారీగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానితో పాటు ఏ రూట్ బస్సు ఎక్కడ పార్కింగ్ చేయాలి అందుకు సంబంధించిన సైన్ బోర్డు లు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. బందోబస్తు అదేవిధంగా మొబైల్ ఎల్. ఈ.డి. తెరలు సైతం ఏర్పాటు చేసి పార్కింగ్ స్థలాల్లో పెట్టడం జరుగుతుందన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, శ్రామికుల కృషిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఎస్పీ కే. మనోహర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు, ఆర్డీవో లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం..
కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..

వెల్దండ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు నల్గొండ జిల్లా సస్యశ్యామలం కానుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శనివారం నార్లాపూర్ వద్ద ప్రారంభించనున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు సాగునీరంతోందన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తూ రైతుల పాలిట దేవుడయ్యాడన్నారు. శనివారం సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ , జెడ్పీటీసి విజితా రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ జయప్రకాష్ , ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని సాలార్ నగర్ ప్రాజెక్టులో శుక్రవారం 8వ విడత 7లక్షల78 వేల ఉచిత చేపల పిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మత్స్యకారులకు ఏ ప్రభుత్వం అందించలేని విధంగా ఉచిత చేప పిల్లల పంపిణీ చేశామన్నారు. చేపల రవాణా కోసం సబ్సిడీ ద్వారా వాహనాలు అందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు.కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,ఫిషరీస్ శాఖ ఏడీ రాధా,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్, రాజ్ కుమార్ రెడ్డి,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,మత్స్యకార సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కుటుంబాల జీవితాల్లో వెలుగులు కేసీఆర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో డ్రైవర్, కండక్టర్ల కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేసినందుకు సీఎం కేసీఆర్, బిల్లును ఆమోదించినందుకు గవర్నర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంలో విలీనం చేయాలనే ఆర్టీసీ కార్మికుల చిరకాల కల నెరవేరిందన్నారు. సీఎం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ కుటుంబాల జీవితాల్లో వెలుగులు వచ్చాయని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ మా సొసైటీ తరపున గత యూపీఏ ప్రభుత్వాల నుంచి ఇప్పటి ప్రభుత్వాలకు వినతి పత్రాలు పంపినట్లు తెలిపారు. ఈరోజు కెసిఆర్ నేతృత్వంలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయినందుకు, వేలాది ఆర్టీసీ కార్మికుల కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, జహీరుద్దీన్, ఖాదర్ ఖాన్, మక్సూద్ అలీ, రాజు, ముబిన్, సూఫీ తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ల కోసం టన్నల్, ఓపెన్ కెనాలంటూ కాలయాపన చేసింది జూపల్లి : టీఆర్ఎస్



నవతెలంగాణ- కొల్లాపూర్

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కమిషన్ల కోసం టన్నల్, ఓపెన్ కెనాలంటూ కాలయాపన చేశారని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగినేని అభిలాష్ రావు దుర్ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లికి మతిభ్రమించిందన్నారు. ఒకటికి పదిసార్లు ఆలోచించుకొని మాట్లాడాలని జూపల్లిని హెచ్చరించారు. జూపల్లికి వయసు పెరిగి మతి భ్రమించిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 90 రోజుల క్రితం వరకు గులాబీ జెండా మంచిదని జెండా మారిన వెంటనే జూపల్లి ఎజెండా మారిందన్నారు. స్వతంత్ర భారతంలో బృహత్కరమైన పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. రైతును రాజుగా చేశారన్నారు. తెలంగాణకు ఆత్మ తెలంగాణ కారణజన్ముడు అయినా సీఎం కేసీఆర్ పట్ల జూపల్లి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ కి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వనపర్తి లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా లేకపోయినా ఏదుల రిజర్వాయర్ ను వెంటపడి పూర్తి చేయించుకున్నాడు. కానీ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కమిషన్ల కోసం టన్నల్, ఓపెన్ కెనాలంటూ కాలయాపన చేసి రెండున్నర సంవత్సరాలు పాలమూరు ప్రాజెక్టు ఆలస్యంకు కారణం అయ్యాడు అన్నారు. కేఎల్ఐ, మిషన్ భగీరథ, పిఆర్ఎల్ఐ పథకాలలో నిర్వాసితులను జూపల్లి మోసం చేస్తే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అత్యధిక నష్టపరిహారం ఇప్పించారు అన్నారు. కొల్లాపూర్ ప్రజల మధ్యన అపోహలు సృష్టించవద్దని జూపల్లిని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 141 జీవో ద్వారా తెలంగాణకు 45 టీఎంసీల నీటి కేటాయింపును సీఎం కేసీఆర్ చేసినట్లు తెలిపారు. నీకు 70 సంవత్సరాల వయసు వచ్చిందని లేని పోనివి మాట్లాడొద్దన్నారు. మాట్లాడే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి మాట్లాడాలని జూపల్లిని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు

ప్రతి కుటుంబానికి అండగా ' కాంగ్రెస్ '



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల మంగంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎం బాలయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే తాను అందుబాటులో లేకపోవడంతో మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నరసిం హారెడ్డి, దశరథ్ గౌడ్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- నెరవేరే సమయం ఆసన్నమైంది: బీఆర్ఎస్





నవతెలంగాణ- బాలానగర్

పాలమూరు . రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేయుచున ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభోత్సవం జరుగుతుంది. అనంతరం భారీ బహిరంగ సభకు మన బాలానగర్ మండలం నుంచి పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి కోరారు.అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేస్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కలశం ఇవబడును కలశంలో ప్రాజెక్ట్ నుండి నీరు తెచ్చి మీ యొక్క గ్రామంలో అభిషేకం చేయాలని కోరుతున్నాము. ఈ సందర్భంగా బాలానగర్ మండలముఖ్య నాయకులు, మండల పార్టీ కమిటీ నాయకులు ,సర్పంచులు, ఎంపీటీసీలు ,మండలానికి సంబంధించిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ , మహిళా ,కార్మిక రైతు , అనుబంధ కమిటీల నాయకులు సింగిల్ విండో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, గ్రామ రైతు విభాగం నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అనుబంధ సమితి నాయకులు, మండల యువజన, విద్యార్థి విభాగం, అందరూ తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం : సీపీఐ(ఎం)



హన్వాడ : ప్రజా ఉద్యమాల ద్వారానే పోరాటాలు చేసి సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాదారం యారంపల్లి గ్రామాల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు ఏ లక్ష్మయ్య హాజరై మాట్లాడారు తెలంగాణ సాయుధరైతంగా పోరాటాలు ఈ నెల 17 వరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే రైతులు కూలీలు యువకులు ప్రజా పోరాటాల్లో ముందుండాలన్నారు. గృహలక్ష్మి రేషన్ కార్డు రైతు రుణమాఫీ లాంటి సమస్యలపై ప్రజల ఉద్యమాలలో ముందు ఉండాలని ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. రాజకీయ నాయకుల బెదిరింపులకు భయపడవద్దన్నారు. కులాల ప్రాతిపదికన విడిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో రమణయ్య, గోపాల్, అంజయ్య ,పాల్గొన్నారు.

అక్టోబర్ 2 నుంచి జీపీ వర్కర్స్ మళ్లీ సమ్మె

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ వర్కర్స్ స్ గతంలో సమ్మె చేసిన సందర్భంగా మంత్రి రాతపూర్వక ఆమె మేరకు విరమించామని సమస్యలు పరిష్కారం కాలేనందున అక్టోబర్ 2 నుండి సమ్మె చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా జనరల్ బాడ్ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ హాజరై ప్రసంగిస్తూ జూన్ 6 నుండి ఆగస్టు 8 వరకు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్ రావు స్పష్టమైన రాతపూర్వక హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విరమించామని,. సమ్మె డిమాండ్లు పరిష్కరించనందున మళ్లీ అక్టోబర్ 2 నుంచి సమ్మెలోకి వెళ్లాలని జేఏసీ నిర్ణయించిందన్నారు. సెప్టెంబర్ 20 నుండి 24 వరకు మండల కేంద్రాల ముందు ధర్నాలు, సెప్టెంబర్ 27న కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టాలని, అక్టోబర్ 1న చలో హైదరాబాద్ నిర్వహించాలని, అక్టోబర్ రెండు నుంచి సమ్మెలోకి వెళ్లాలని జేఏసీ నిర్ణయించిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలన్నారు. సమావేశంలో జంగయ్య ,సిల్వర్ తిరుపతయ్య, చంద్రయ్య, మైబు, వెంకట రాములు, సతీష్, శ్రీశైలం, మాణిక్యం ,నాగరాజు, వెంకటయ్య రాములు గౌడ్ , వు షయ్య ,పద్మ నరసింహులు, తదితరులు ఈ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు.



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, కొత్త ఓటర్ల నమోదు

- అక్టోబర్ 28 తుది జాబితా విడుదల
- ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతీ లక్పతి నాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల పరిష్కారం,శాశ్వతంగా, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ,చనిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపు వంటి కార్యక్రమాలను పూర్తి జాగ్రత్తగా నిర్వహించాలని ఓటరు జాబితా జిల్లా పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతీ లక్పతి నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ ,అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోటల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బీఎల్వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలకురాలు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత నెల 21న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని , 21 నుండి ఈ నెల 19 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతున్నదని, ఈ నెల 28 లోగా ఓటరు జాబితా పై వచ్చిన అన్ని అభ్యంతరాలు ,ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. అక్టోబర్ 4న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఓటరు నమోదు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓటర్లు, చనిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ ఓ లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల వారిగా పరిష్కరించిన అభ్యంతరాలు,తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈఆర్వోలు వారి పరిధిలో తప్పనిసరిగా ఫారం -6,7,8 అన్నింటిని పరిశీలించాలని, ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో చనిపోయిన ఓటరు పేరు ఒక్కటి కూడా ఉండడానికి వీలు లేదని ఆదేశించారు. బీఎల్వోలు అన్ని రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ముఖ్యంగా చనిపోయిన ఓటర్ల పేర్లను తొలగింపుకు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి ,పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగానే తొలగించాలని, ఈ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.. కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, వాటిని పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు. కొత్త ఓటరు నమోదు విషయంలో ఓటరు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా మూడు నియోజకవర్గాలలో చునావ్ పాఠశాల తో పాటు, 5కే రన్ నిర్వహించామని తెలిపారు. , సంచార ఈవీఎం వాహనాల ద్వారా ఈవిఎం ద్వారా ఓటు వినియోగించుకునే విషయంపై గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన భారత జాతీయ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకించి కొంతమంది ఓటర్ల పేర్లు తొలగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితాలో సవరణలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సమితి తరపున సమావేశానికి హాజరైన మహబూబ్నగర్ పట్టణ ప్రచార కార్యదర్శి చిట్యాల సుధాకర్ మాట్లాడుతూ ఓటు నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలపై ముమ్మర అవగాహన కల్పించాలని కోరారు. బీఎస్పీ పార్టీ తరపున హాజరైన జిల్లా ఇన్చార్జి లక్ష్మయ్య మాట్లాడుతూ గత ఎన్నికలలో తుది ఓటరు జాబితాలో కొంతమంది ఓటర్ల పేర్లు తప్పిపోయాయని, అందువల్ల ఈసారి అలా కాకుండా చర్యలు తీసుకోవాలని, ఒక ఇంట్లో నివసిస్తున్న వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కల్పించేలా చూడాలని కోరారు. అంతకుముందు జడ్చర్ల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, ఓటరు జాబితా సవరణ పై తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సమావేశానికి దేవరకద్ర ఈ ఆర్ ఓ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,డీఆర్డిఓ యాదయ్య, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, భూత్పూర్ ,జడ్చర్ల మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కండ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్వాడీ టీచర్లు.
- నేటితో 5వ రోజు కొనసాగుతున్న సమ్మె
- పట్టించుకోని పాలకులు
- సీఐటీయూ నాయకులు ,అంగన్వాడీలు





నవతెలంగాణ- బాలానగర్

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ అన్నారు. బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ ఆధ్వర్యంలో తహసీల్దార్,ఎంపీడీవోకి వినతి పత్రాలు అందించారు. అనంతరం నిరసన, ధర్నా నిర్వహించారు.

మిడ్జిల్ : 65 సంవత్సరాలు దాటిన అంగన్వాడి టీచర్లకు పదవి విరమణకు 10 లక్షలు అంగన్వాడి అయాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడి టీచర్లు మండల అధ్యక్షులు మైమోదా ప్రధాన కార్యదర్శి లీలావతి అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఎదుట నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నర్మదా, రాణి వెంకటమ్మ, లీలావతి విజయలక్ష్మి, మంజుల ,పుష్ప, నీలావతి శంకరమ్మ ,ఈదమ్మ, యాదమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు సామరస్యంగా పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య డిమాండ్ చేశారు. స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు ఐదవ రోజులో భాగంగా కళ్లకు గంతలతో వినూత్నంగా నిరసన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెను అణిచివేయాలను కోవడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు బాగి కృష్ణయ్య ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, సరోజ ,రాజ్యలక్ష్మి ,జ్యోతి, మహేశ్వరి ,కవిత, హైమావతి ,సుజాత, నర్సమ్మ ,భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడీల టీచర్ ,ఆశ వర్కర్ల నిరావధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరూ పాల్గొన్నారు.





మానవ అక్రమ రవాణా చట్టవ్యతిరేకం

• సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి.రజని



నవ తెలంగాణ- వనపర్తి

మానవ అక్రమ రవాణా చట్టవ్యతిరేకమని వనపర్తి సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి.రజని అన్నారు. జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు 'మానవ అక్రమ రవాణా' అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానవుల అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అక్రమ రవాణా పట్ల బాలలు, మహిళలు, యువతతో పాటు నిరక్షరాస్యులను మభ్యపెట్టి హింసలకు దారితీసే ప్రమాదం ఉందని చెప్పారు. మైనర్ బాల బాలికలు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా యుక్త వయస్సు దాటిన తరువాతనే వివాహాలు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, అంకితభావంతో మెలుగుతూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారిని శుభలక్ష్మి, న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. కృష్ణయ్య, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, కెజిబివి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు



నవ తెలంగాణ -రేవల్లి

ఎన్నికలపై అవగాహన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీ తేజస్నందలాల్ పవర్ ఐఏఎస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అసెంబ్లీ నియోజకవర్గస్థాయి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నిర్వహించాలంటే తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలన్నారు. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల(బీఎల్‌వో) పాత్ర చాలా కీలకం అన్నారు.బీఎల్‌వోలు ఓటరు జాబితా సవరణను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్క ఓటరు పేరును జాబితాలో నమోదు చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ను సీరియస్‌గా తీసుకోవాలని, శిక్షణ అనంతరం టెస్ట్ ఎవాల్యుయేషన్ నిర్వహించారు. ఈనెల 15నుంచి 21వతేదీ వరకు బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్లకు మండల స్థాయిలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ నెల 21 నాటికి శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.అదేవిధంగా ఈరోజు రేవల్లి మండలంలో ఓటు హక్కు వినియోగించుకోవడంలో ప్రజలకు అవగాహన సదస్సును డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భీమయ్య సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనారోగ్యంక్ష వ్యక్తి మృతి

నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (28). వృత్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేసే వాడు. అయితే ఇతనికి ఆరోగ్యం బాగాలేక గత కొద్ది రోజులుగా నానా అవస్థలు పడుతున్నాడు. ఒకవైపు పని చేస్తే తప్ప ఇల్లు గడవని పరిస్థితి ఇతనిది, ఆరోగ్యం బాగా లేకపోయినా కూడా అతను పని చేయడం మాత్రం ఆపలేదు. ఇంత కష్టపడుతున్నటువంటి ఇతనికి మరీ ఆరోగ్యం క్షీణించి కొద్దిరోజులుగా హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి 11 గంటల సమయంలో మరణించారు.ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గిన్నీస్ రికార్డులో వనపర్తి జిల్లా మహిళ

నవతెలంగాణ- వనపర్తి



ఊలు దారాలతో మహిళలకు ఉపయోగపడే చోస్ తయారీలో వనపర్తి జిల్లాకు చెందిన మారం ప్రశాంతి మొదటిసారిగా గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. విశాఖపట్టణానికి చెందిన మహిళా మనో వికాస్ వ్యవస్థాపకురాలు మాధవి. సూరిబట్ల గారి నేతృత్వంలో 250 మంది గృహిణులు 6నెలల వ్యవధిలో 2,719 క్రోచెట్ పొంచోస్ (మహిళలు ధరించే వస్త్రం)నూలు తో తయారుచేసారని, ఈ వస్త్రాలను విశాఖపట్టణం అక్కయ్య పాలెంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పెట్టగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సంస్థ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ పరిశీలించి ది లార్గెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోచెట్ పోంచోస్ గా గిన్నీస్ రికార్డ్ సాధించినట్టు ధ్రువీకరణ పత్రాన్ని అందించా రానని ఆమె తెలిపారు. ప్రదర్శన అనంతరం ఈ పోచోస్ ని గిరిజన ప్రాంత మహిళలకు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు... అలాగే గిన్నీస్ వరల్డ్ రికార్డు లో తాను భాగస్వామ్యం అయ్యి రికార్డు సాధించినందుకు తయారీదారు ప్రశాంతి. మారం తన సంతోషాన్ని విలేకరులతో పంచుకున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -మదనాపురం

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ ప్రసాద్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు. కొత్తకోట మండల కేంద్రంలో ధర్నా చేసిన కార్మికులతో కలిసి ఎంపీడీఓకి వినతి పత్రం అందజేశారు.వేతనాలను వెంటనే అమలు చేసి సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొజ్జన్న, కురుమూర్తి, సాయన్న, అశోక్, గోపాల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఈనెల 18 నుండి పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని రిలే నిరాహార దీక్ష చేపట్టారు శుక్రవారం నాటికి నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది ఈ దీక్ష కొమ్ము చెన్నకేశవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు శ్రీనివాసులు ఏడవల్లి భాస్కర్ మేకలపల్లి పరశురాముడు గట్టుమీద కురుమయ్య విష్ణు మాదిగ దేవని రమేష్ నాగరాజు గడ్డమీది రాజు బంకల శీను తదితరులు పాల్గొన్నారు

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు

నవతెలంగాణ -వనపర్తి

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ కు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వనపర్తి జిల్లా టిఆర్ఎస్ నాయకులు, జిల్లా వక్ఫ్ ఆస్తుల రక్షణ ,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ప్రజలకు పండుగ వాతావరణం రాబోతుందని తెలిపారు.

గ్రంథాల ఏర్పాటుకు కృషి

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో గ్రంథాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర గెడ్డంగుల చైర్పర్సన్ రజిని సాయి చందు పేర్కొన్నారు. శుక్రవారం కానాపురం గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ మహిళలు ఆమెను ఘనంగా సత్కరించారు. ఇటి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెన్నయ్య ,గ్రామ పెద్దలు, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ,టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మిగులు సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5వ, 6వ, 7వ, 8వ, 9వ తరగతులలో చేరేందుకు మిగులు సీట్లు భర్తీ చేసేందుకు ఈ నెల 23వ తేదీన స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి కె.వనజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 నుంచి 9వ తరగతిలో చేరేందుకు 2023-2024 సంవత్సరానికి గాను విటిజి సెట్, బీఎల్‌వి సెట్ పరీక్ష రాసి సీటు పొందని ఎస్సీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఇంకా వికలాంగులు తల్లి లేదా తండ్రి లేని ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు చేరేందుకు వచ్చే వారు ప్రవేశ పరీక్షలు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులు తమ వారి మరణ ధృవీకరణ సర్టిఫికెట్లు తీసుకొని టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్/జెసి (బి) జెపి నగర్ (కల్వకుర్తి)లో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

యువత భవిత కోసమే తెలంగాణ

• వందేళ్ల భవిష్యత్ కు తొమ్మిదేళ్లలో బాటలు
• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి : ఈ రాష్ట్ర యువత భవిష్యత్తు కోసమే తెలంగాణ పని చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో స్థానిక యువకులు, రేవల్లి ఎంపీపీ సేనాపతి ఆధ్వర్యంలో కేశంపేట వాసులు 30 మంది కాంగ్రెస్ నేడే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నల్లచెరువు వద్ద





రూ.2 కోట్లతో నిర్మించే ఆధునిక ధోబీఘాట్ కు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలలో ప్రణాళికాబద్ధంగా తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, సమైక్య పాలకుల వివక్ష మూలంగా తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందన్నారు. ఆ వివక్ష నుండే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలయిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాలుగా ప్రజలను చైతన్యం చేసి, తెలంగాణను ఏకం చేసి 14 ఏండ్లు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి విజయం సాధించామన్నారు. ఉద్యమంలో ఇచ్చిన మాట ప్రకారం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన, ఉపాధి వంటి రంగాలలో తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలుపుకున్నామన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు, వసతుల కల్పనతో చేయూతనిస్తున్నదన్నారు. ప్రజలు ఒకరిపై ఆధారపడకుండా ప్రభుత్వ తోడ్పాటుతో వారి కాళ్లపై వారు నిలబడాలి అన్నది కేసీఆర్ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి చేతికి పని లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షల కోసమే బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదన్నారు. ప్రజల ఆశీస్సులతో మూడో సారి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, కార్యకర్తల అభిమానం, అండదండలే పార్టీకి కొండంతఅండ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, రజకసంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, కోశాధికారి పాపన్న, నేతలు అంజనేయులు, జీజే శ్రీనివాసులు, నరేష్, రవి, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక నల్లచెరువు పక్కన ఉన్న దోభి ఘాట్ స్థలంలో రెండు కోట్లతో అధునాతన మొడ్రాన్ దోభి ఘాట్ నిర్మాణ పనులకు శంకు స్థాపన శుక్రవారం మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు పెద్ద పిటా వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కే సి ఆర్ ప్రభుత్వం అని రజకులు ఆర్థికంగా ఎదగ దానికి ఇలాంటి మొడ్రాన్ దోభి గాట్లు ఎంతో అవసరం అని వృత్తిని అదునాతన యంత్రాల ద్వారా సమయం తక్కువ లో ఎక్కువ బట్టలు ఉతుకుతుంది కావున ఇలాంటి అదునాతన దోభి ఘట్లు యంత్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 142 మున్సిపాల్టీలలో లలో ప్రతి మున్సిపాలిటీ కి రెండు కోట్ల కేటాయించి రజకుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిర్మించనుంది కొన్ని మున్సిపాలిటీలలో ఇదివరకే పనులు ప్రారంభమయ్యాంయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ శ్రీధర్ రజక సంఘం జిల్లా అధ్యక్షులు దేవరకొండ విజయ్ కోశాధికారి పావన్న రజక సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా గౌరవ సలహాదారులు పాలకొండ సత్యనారాయణ గౌరవాధ్యక్షులు జిజే శ్రీనివాసులు దానరాజు నరేష్ ప్రవీణ్ వెంకటస్వామి శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు ఉన్నారు.

తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవ తెలంగాణ వనపర్తి

తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం రెమద్దుల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ జబ్బార్ మాట్లాడుతూ ఈ నెల 10 తారీఖున చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించు కొని 17వ తారీకు వరకు వారోత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఆనాడు జరిగిన రైతంగా పోరాటంలో ఎర్రజెండా నాయకత్వంలో మొట్ట మొదటి అమరుడు దొడ్డి కొమురయ్య మొదలుకుని 4000 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అలాగే బిమిరెడ్డి, నరసింహ రెడ్డి, మల్లు వెంకటనర్సింహా రెడ్డి, మల్లు స్వరాజ్యం ఆరుట్ల రాంచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, పుచలపల్లి సుందరయ్య నాయకత్వంలో ఆనాడు ఆంధ్ర మహా సభ ఏర్పాటు చేసుకొని విస్నూర్ రామచంద్ర రెడ్డికి, జన్నారెడ్డి ప్రతాప రెడ్డికి, నైజాం నవాబ్‌కు వ్యతిరేకంగా నిలబడి 10 లక్షల భూమి పేదలకు పంచారన్నారు. 3000 గ్రామ స్వరాజ్యాలు నిర్మించారని ఆయన తెలిపారు. అట్లాంటి చరిత్ర కలిగిన రైతంగా పోరాటం స్ఫూర్తి తీస్కొని పోరాటాలు చేయాలని అయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయ కర్త ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య, ఖాజా, మల్లేష్, భాస్కర్ గౌడ్, నిరంజన్ బాలురెడ్డి, కె.వెంకటయ్య, జి.మహేష్, బాలకిషన్ కమల్ తదితరులు 60 పార్టీ సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

ఐ.టి.ఐ కోర్సుల్లో ప్రవేశాలకు వాక్‌ఇన్ అడ్మిషన్స్

వనపర్తి : జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళశాలలో వివిధ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు వాక్ ఇన్ అడ్మిషన్స్ కల్పించేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బక్కన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులతో పాటు ముందు విడతలలో సీటు పొందని విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్రెషర్స్ తప్పని సరిగా వాక్-ఇన్ అడ్మిషన్‌కు ముందే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఉండాలన్నారు. పోర్టల్ ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం 15 నుంచి 20వ తేదీ ఉదయం 11 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో 20 నుంచి 23వ తేదీ వరకు వాక్-ఇన్- అడ్మిషన్స్ నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థి కేవలం ఏదైనా ఒక ప్రభుత్వ ఐటిఐ లేదా ప్రైవేట్ ఐటిఐకి మాత్రమే చాయిస్ ప్రకారం షెడ్యూల్ చేసిన రోజులలో ఉదయం 11 గంటలలోపు అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో భౌతికంగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని 10వ తరగతిలో ఉత్తీర్ణులై ఉండి ఆసక్తి కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీట్ల భర్తీ కేవలం మెరిట్ ప్రకారమే భర్తీ చేస్తామన్నారు. విద్యార్థి ఒక్కసారి అడ్మిషన్ పొందిన తర్వాత రెండవ అవకాశం ఇవ్వబోమని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ క్రికెట్ అకాడమి అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లో ఆలిండియా డొమెస్టిక్ క్రికెట్ చాంపియన్ షిప్ లకు మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన రామ్ తేజ ఎంపిక అయినట్లు గ్రామ సర్పంచ్ శివశంకర్ తెలిపారు.ఇటీవల గోవాలో జరిగే క్రికెట్ మ్యాచులో రామ్ తేజ ఆడేందుకు దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం నాడు 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు శివశంకర్ వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సర్పంచ్ కురుమూర్తి, సీనియర్ నాయకులు వాసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విలీనం కంటే ముందే సమస్యలు పరిష్కరించండి

వనపర్తి : ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసే కంటే ముందే పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికులు పలువురు డిమాండ్ చేశారు. వనపర్తి డిపో ముందు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విలీనం కంటే ముందే టి ఎస్ ఆర్ టి సి లో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వనపర్తి డిపో ముందు ఉదయం మొదటి



డ్యూటీ నుండి బ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారు. 2013 బాండ్ ఏరియర్స్ 2017, 2021 పే స్కేలు ఇప్పటివరకు వివిధ సందర్భాల్లో ఇచ్చిన డిఏల ఏరియర్స్ సిసిఎస్ కు రావలసిన బకాయి వడ్డీతో సహా పిఎఫ్, ఎస్ బి టి ఎస్ ఆర్ బి ఎస్ వంటి పెండింగ్ బకాయిల చెల్లింపు తో పాటు ఈపాటికి పదవీ విరమణ పొందిన వారికి రావలసిన ఆర్థిక లావాదేవీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిపో జేఏసీ నాయకులు ఏ కృష్ణయ్య, బి కే విశ్వనాథ్, జె.వి స్వామి, సాయి రెడ్డి, ఎం డి ఖయ్యూం, కే రవి, కే కురుమయ్య తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

నేడు కొల్లాపూర్ కు సీఎం కేసీఆర్ రాక

నవతెలంగాణ- వీపనగండ్ల

కొల్లాపూర్ లోని నార్లాపూర్ దగ్గర ఏర్పాటు చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ రావడం జరుగుతుందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు నార్లాపూర్ దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అనంతరం కొల్లాపూర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు రైతులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు

మంత్రి నిరంజన్ రెడ్డికి మున్సిపల్ కార్మికుల వినతి

నవతెలంగాణ -వనపర్తి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయించాలని ,జిల్లాలో కార్మిక శాఖ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి స్పందిస్తూ అన్ని సమస్యలు పరిష్కారం చేస్తూ స్థానిక సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం వెంటనే ముఖ్యమంత్రికి పంపిస్తామని సహకరిస్తారని



తెలిపారు. మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కొంతమందికి రావడం లేదని అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం చంద్రయ్య ఆత్మకూరు ఇస్మాయిల్ , అమర్ చింత ,వనపర్తి , కొత్తకోట పెద్దలు కార్మిక సంఘాల నాయకత్వం జిల్లా కమిటీ సమావేశం జరుపుకొని కార్యక్రమాల గురించి వివరించారు సెప్టెంబర్ 16 ఉంది నుండి 20 వరకు చేస్తామని సెప్టెంబర్ 2 నుండి 3 వరకు వచ్చినప్పుడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికుల తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం రాజు పక్కన అధ్యక్షులు వనపర్తి పట్టణ అధ్యక్షులు పెద్దోడు పట్టణ అధ్యక్షులు గంధం రాములు ఆత్మకూరు నాయకులు ఇస్మాయిల్ వనపర్తి నాయకులు సురేందర్ మహిళలు కార్మికులు నారు పాల్గొన్నారు.

పెబ్బేరు ఏఎస్ఐ గా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏఎస్ఐగా జామ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జామ శ్రీనివాస్ గౌడ్ గోపాలపేట పోలీస్ స్టేషన్ నుండి పెబ్బేరుకు స్టేషన్ కు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన అనుభవం ఉంది. అందరితో కలిసిమెలిసి ఉండటం విధి నిర్వహణలో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించిన అనుభవం కూడా శ్రీనివాస్ గౌడ్ కు ఉంది.

కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

నేడు కొల్లాపూర్ లో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, గాలేఅన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల తాళాలు పగలగొట్టిన చట్ట వ్యతిరేకులను శిక్షించాలి : సీఐటీయూ

వనపర్తి : అంగన్వాడీలకు తాళాలు వేసి చట్టబద్ధంగా న్యాయపోరాటం చేస్తుండగా, అంగన్వాడీలపై అక్కసుతో సెంటర్లలో తాళాలు పగలగొట్టిన చట్టవ్యతిరేకులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో మర్రికుంట ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం ఐదవ రోజుకు చేరుకుంది. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె పట్ల నిర్బంధం , సమస్యలు పరిష్కారం చేసి నిరవధిక సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి,



ప్రాజెక్టు కార్యదర్శి సుమతి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు ఇవ్వాలని, పిఎఫ్. ఈఎస్ఐ తదితర కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సావిత్రి, విజ్జు లతా, ఇందిర, విజయభారతి,విజయ, పద్మ, సునంద, పాల్గొన్నారు.

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని సీఐటీయూ సంఘాల అధ్వర్యంలో ఈనెల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రం లో నిరవధిక సమ్మె కొనసాగుతుంది.సమ్మె లో భాగంగా శుక్రవారం 5వ రోజు పెబ్బేర్ ఆఫీస్ ముందు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు రాధలు, శాంతాబాయి ,సుగుణ బాయ్ ,శారద, భారతి, లక్ష్మీ గోవిందమ్మ వెంకటేశ్వరమ్మ, లలిత, పెబ్బేరు ప్రాజెక్టు పరిధిలోని పెబ్బేరు శ్రీరంగాపూర్, పాన్గల్, వీపనగండ్ల, చిన్నంబావి, మండలంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే. శంకుస్థాపనలు

నవ తెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని వివిధ పట్టణ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. పామి రెడ్డి పల్లి గ్రామం నుండి కేజీబీవీ పాఠశాల వరకు ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. సింగంపేట, చంద్రగడ్ గ్రామాలలో రెండు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న మినీ బస్టాప్ నిర్మాణానికి భూమి పూజ చేశారు .అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి, అమరచింత పట్టణంలోని ఏడో వార్డులో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో ఆయా గ్రామ సర్పంచులు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ,పట్టణాధ్యక్షుడు నరసింహులు గౌడ్, ప్రజా ప్రతినిధులు ,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన ఈరపాగ ఎల్లయ్య పెరాలసిస్ తో ఆరోగ్యం బాగాలేక శుక్రవారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పెబ్బేరు మండలం మేఘారెడ్డి యువసేన సభ్యులు, పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ వనపర్తి జననేత...నియోజకవర్గ ముద్దుబిడ్డ



మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మేఘారెడ్డి 5000 రూపాయలు అందచేశారు. మేఘారెడ్డి యువసేన సభ్యులు బునియాదిపురం గ్రామానికి వెళ్లి ఈరపాగ ఎల్లయ్య పార్థివదేహానికి పూల మాలవేసి, నివాళులర్పించి వారి యొక్క కుటుంబం కు మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో 5000/- రూపాయల ఆర్థిక సహా యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ %డ% మాజి సర్పంచ్ వెంకటేష్ సాగర్ గారు, గ్రామ అధ్యక్షుడు నాగన్న యాదవ్, సీనియర్ నాయకులు ఎల్లస్వామి సాగర్, గుడిసె రాములు,ఈరపాగ రాములు,బుచ్చిబాబు సాగర్, ఎండి షర్మీయా,తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్ష

నవతెలంగాణ వనపర్తి రూరల్

శుక్రవారం జిల్లాలో టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డీఈవో గోవిందరాజులు తెలిపారు ఉదయం నిర్వహించినటువంటి పేపర్ 1 ఈ పరీక్షకు మొత్తం 7 1 8 6 కు గాను 60 7 8 హాజరయ్యారు గై హాజరు అయినవారు 1108 మంది, మొత్తం హాజరైన 84.6% గా ఉందని మధ్యాహ్నం జరిగినటువంటి పేపర్ 2 కు మొత్తం 5547 మందికి గాను హాజరైన వారు 5152 ఆబ్సెంట్ అయినవారు 395 మంది మొత్తం హాజరైన వారి శాతం 92.88 గా ఉందని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
నాగర్ కర్నూల్
3
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలో అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు కట్ట.అనంత రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాయిచెడు గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ప్రజలను కలుస్తూ గడప గడప తిరుగుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ మరియు నిరుద్యోగ డిక్లరేషన్ ప్రజలకు వివరించారు. బి ఆర్ స్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు, చిల్లర రాజకీయాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,యువజన కాంగ్రెస్ నేతలు మండల మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన చిటికెల లావణ్య శ్రీశైలం ఆహ్వానం మేరకు వారి కుమారుడు లోకేష్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని చిరంజీవి లోకేష్ బాబుకి అక్షింతలు వేసి దీవించారు. తమ ఆహ్వానం మేరకు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ చిరంజీవి లోకేష్ పుట్టినరోజుకు వచ్చి దీవించినందుకు లావణ్య శ్రీశైలం, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వెన్న చర్ల ఎంపీటీసీ రవికుమార్ , రెండ వ వార్డు మెంబర్ కొల్లే ఈశ్వర్ , ఎండీ అభిబు , మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, ముష్టిపల్లి గాదరి చంద్రశేఖర్ , చిన్న సుల్తాన్ , స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందచేత

నవ తెలంగాణ- బిజినేపల్లి

సెప్టెంబర్ 15. నవతెలంగాణ. మండలం గుడ్ల నర్వ గ్రామంలో ఆకస్మికంగా చనిపోయిన కేతవత్ దేవిలి దేవుజ కు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు 10000/- అందజేయటం జరిగింది.. ఈ కార్యక్రమంలో యంపిపి శ్రీనివాస్ గౌడ్,మండల బి అర్ యస్ పార్టీ అధ్యక్షుడు పులెందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నయ్య,గ్రామ క్లస్టర్ ఇంచార్జీ రాజేందర్ రెడ్డి,గ్రామ బి అర్ యస్ నాయకులు మల్లేశ్ రావు,హన్మంతు నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నేతల పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని బైరాపూర్ గ్రామానికి చెందిన కొడుపూరి లావణ్య అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతిలాల్ నాయక్ పరామర్శించి,పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,ఎఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి గారు పంపిన వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని రూ.5 వేలు ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నేతలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దళిత బంధు గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలి

నవ తెలంగాణ- ఆత్మకురు

అమర చింత పట్టణంలో శుక్రవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి వామ పక్షాలు ,కాంగ్రెస్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో దళితులకు ఇచ్చే దళిత బంధు, లక్ష్మి పథకాలలో అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు అమర్ చింత మునిసిపల్ వైస్ చైర్మన్ జి.ఎస్.గోపి, వామ పక్ష నాయకులు ఆర్ ఎన్ రమేష్, ఎస్ రాజు , ఎస్.అజయ్, ప్రజాపంతాసిపిఐఎం.ఏల్ ప్రజా పంథా మండల నాయకులు రాజన్న ,సామేలు జగదీష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ భాస్కర్ ,కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ సీపీఐ(ఎం) మండల నాయకులు జిల్లా శ్యాంసుందర్, రవి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అర్జునయ్యని ఎంపీపీ పరామర్శ

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన గడ్డి గోపుల అర్జునయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం హాస్పిటల్ దగ్గరికి వెళ్లి అర్జునయ్య పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట మాజి సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి , ఎంపీటీసీ రవికుమార్ , మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

అపత్కాలంలో అండగా డీఎన్ఆర్..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో ఆపదలో ఉన్నవారికి మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి(డీఎస్ఆర్) అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన కంఠం షేద్రక్(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్నికాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి గారికి తెలిపారు. తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి నిఖిలన్న యువసేన పేరిట మృతుడి కుటుంబానికి రూ.5000/-, అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు, చిన్న వయసులోనే ఆపద అంటే నేనున్నానంటూ తండ్రికి తగ్గ తనయుడిగా పేదలకు భరోసానిస్తూ, తన వంతు సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనిస్తున్న వంగ సంతోష్ రెడ్డిలి మృతుడి కుటుంబానికి రూ.3000/-మొత్తము రూ.8000/- కాంగ్రెస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, సేవాదల్ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు దార రాజు, కంఠం నరసింహ్మా, ఆకుల దయాకర్, తిరుపతి, ఏసోప్, రాజు, జడ్చర్ల నాయకులు అనిల్ పాల్గొన్నారు.

ఎస్సీ, వర్గీకరణ చేయకపోతే మాదిగల ద్రోహిగా బిజేపి



కందనూలు : కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న 5 రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి బిల్లు ఆమోదింప చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యురాలు గీత, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగలి డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా కో-కన్వీనర్ కరిగల్ల దశరథం మాదిగలి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు గీత, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బిజెపి 30 ఏళ్లుగా ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నాం గానీ, గొంతమ్మ కోరికలేమి కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా కోకన్వీనర్ దశరథం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తుడుం చంద్ర కిరణ్, పరమేష్, చింతకుంట్ల నిరంజన్, నల్లగంటి నాగన్న, మంద బాలయ్య చేరి శ్రీనివాస్, కరిగల్ల రాజేష్, లక్కీ చంద్ర, బాలస్వామి వెంకటయ్య యాకూబ్, వరుణ్ తేజ్, తేరి ఉసాన్, చేరి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

తిమ్మాజిపేట : గ్రామాలలో నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తేనే పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.17 ఆదివారం మండలంలోని ప్రతి గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ సభను విజయవంతం చేయడం కొరకు అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలు సమీపిస్తున్నాడంతో దళిత బందు బీసీ బందు గృహలక్ష్మి అనే పథకాల ద్వారా ప్రజలను పక్కదారి మళ్లెల చూస్తున్నారు. కాబట్టి ఇలాంటి పథకాలన్నీ మోసపూరితమైన ఈ పథకాలు వస్తే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే ఇస్తున్నారని అందులో కూడా పేదవారు అయినా కార్యకర్తలకు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇదివరకు ఏమిచ్చింది ఎలాంటి పథకాలు ప్రజలకు ఇచ్చింది ఏ విధంగా ఇచ్చింది ఇప్పుడు ఈయబోయే పథకాలు రేపు జరగబోయే మీటింగ్ లో సోనియా గాంధీ చేతులమీదుగా మినీ పోస్టువిడుదల చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఇంటింటి ప్రచారం ప్రతి కార్యకర్త చాలా బలంగా ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య మాధవులు జమీర్ గోపయ్య రవి అశోక్ గౌడ్ మల్లేష్ జనార్ధన్ రెడ్డి శ్రీకాంతాచారి గోపాల్ వెంకటేష్ శ్రీశైల తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- భూమికోసం భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటం
- తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ
- సీపీఐ(ఎం) నాయకులు



పదర : అమ్రాబాద్ మన్ననూర్ వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమని పోరాటంలో కమ్యూనిస్టులు నాలుగువేల మంది అమరులయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు ఈ పోరాటంలో బిజెపి పాత్ర వారి ఆర్ఎస్ఎస్ సంఘం పాత్ర అసలే లేదని వారు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో సందర్భంగా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీని ప్రారంభించారు. లక్ష్మాపూర్ చెంచుపల్లి తండా మన్ననూరు లో ఉన్న అమరవీరులైన కాసేన్న, థావుర్య నాయక్, రాములు స్థూపాలకు నివాళులు అర్పిస్తూ మన్నెనూరులో యాత్ర ముగింపు చేశారు.ఈ యాత్రను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ దేశవ్యాప్తంగానే మత కలోహాలు సృష్టించి హిందూ ముస్లింల మధ్య తగాదాలు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని కుట్ర ప్రయత్నం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మల్లేష్ మూడవత్ శంకర్ నాయక్, నిర్మల, కేసుమల్ల సైదులు, అఖిల్, రాజు, భాస్కర్, సేవియా నాయక్, బాలయ్య, సుల్తాన్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ : తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పెంట్లవెల్లి మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా బైకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా నాయకులు ఈశ్వర్ జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా మనం ఈ బైక్ యాత్రను నిర్వహిస్తా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, గోపాల్, డి రవి, ఈశ్వర్, రాజు, రామకృష్ణ, బాలస్వామి,లింగం, అల్లన్న. తదితరులు పాల్గొన్నారు.



కోడేరు : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ అన్నారు. ఈ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజలందరూ ఏకం కావాలని కోడేరు మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, రాబోయే ఎన్నికల్లో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి అనేక రకాల వాగ్దానాలతో ముందుకు వస్తున్నాయి. వారి మోసపూరిత వాగ్దానాలకు మోసపోవద్దని తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజలు అప్రమత్తంగా పాలకవర్గాలకు వ్యతిరేకంగా నిలబడాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ అన్నారు.వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా కోడేరు మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైకు ర్యాలీ కార్యక్రమంలోసీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ సభ్యులు ఎండి మాలిక్, నాయకులు రాజాపూర్ బిచ్చన్న ,రాజు, కురుమయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు రవి, కోడేరు గ్రామానికి చెందిన మరాఠీ వెంకటయ్య ,సి పర్వతాలు, సి .కృష్ణ, డి వంశీ, వి.రాజేష్,ఆది మిద్దె కార్తీక్, ప్రజా సంఘాల నాయకులు ఆది భాస్కర్, బద్దుల రాము, లాలు వడ్డే సురేష్, బి శ్రీకాంత్, రాజాపూర్ బాలస్వామి ,సింగయపల్లి శ్రీను పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బిజెపికి ఏలాంటి సంబంధం లేదని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం దశరథం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామం నుంచి వీర తెలంగాణ సాయుధ రైతాం17న అమిత్ షా ఏ మొహం పెట్టుకొని తెలంగాణ విమోచన దినోత్సవ సభకు వస్తున్నాడని అన్నారు. బిజెపి పార్టీ వారికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఏలాంటి సంబంధం లేదని తెలంగాణలో తమ పార్టీ ఉనికి చాటుకోవడానికి సాయుధ పోరాటాన్ని వాడుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఏర్పాటైన తెలంగాణకు కూడా విభజన హామీలు అమలు చేయలేని బిజెపి సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టులదేనని ఆ త్యాగాలు కూడా కమ్యూనిస్టులవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పెబ్బేటి శంకర్, సీపీఐ(ఎం) నాయకులు రాముడు, రంగయ్య ,నాగేంద్ర ,వెంకటస్వామి, ఎల్లయ్య బాలస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి





నవ తెలంగాణ -కంద నూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు ఆయాలకు 500000 ఇవ్వాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయడం అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అంగన్వాడీల చేస్తున్న ధర్నా దగ్గరికి వచ్చి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కారం అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో అంగన్వాడీలు ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీనివాసులు ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, కోశాధికారి గుంపల్లి అశోక్ ,ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ ,అంజనమ్మ జయమ్మ, యాదమ్మ ,విజయలక్ష్మి, సుచిత్ర రజియా, సువర్ణ, కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి, భాగ్యమ్మ అలివేల, జయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె రోజుకు మరింత ఉధృతం అవుతుంది. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. అంగన్వాడి ఉద్యోగులు ఆయాలు సిఐటియు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయించారు.కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, బాల్ రెడ్డి, కురుమయ్య, వెంకటేశ్వర్లు, ఏపీ మల్లయ్య, శివరాములు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు జానకమ్మ, జయమ్మ పాల్గొన్నారు.



వంగూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామని సిఐటియు నాయకులు బండపల్లి శివరాములు అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను 26 వేలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. అంగన్వాడి కొల్లాపూర్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే నీరజ.అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె గురువారం మూడో నాలుగవ రోజుకు చేరుకుంది. ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ గ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమలో నీరజ , అంగన్వాడి నాయకులు లక్ష్మి, చెన్నమ్మ షహీన్ బేగం, నిర్మల, ఈశ్వరమ్మ చిట్టెమ్మ, శాంత, సుశీల, ఆయాలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని మండల అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి నిర్మల డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని షెల్టర్ దగ్గర అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెతో శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది.కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయి లీల, జ్యోతి ,అలివేల, తయ్యబా ,మౌనిక ,సులోచన ,కృష్ణవేణి ,గీత, మాధవి ,చంద్రకళ ,భారతి ,జ్యోతిలక్ష్మి ,అంజనమ్మ ఖాజాబీ ,రేవతి, శివ లీల, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్ ఎస్టి హాస్టల్ వార్డెన్ మంగమ్మ సస్పెండ్ చేయాలి



- తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ కార్యదర్శి యం. తారా సింగ్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మన్ననూరు గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనైన విద్యార్థినిలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు చికిత్స పొందుతున్న విద్యార్థినులకు కుటుంబ సభ్యులకు ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి యం. తారా సింగ్ , జిల్లా నాయకులు పరామర్శించారు.మన్ననూర్ గ్రామం లో నిన్న రాత్రి ఎస్టీ హాస్టల్ మరియు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది 50 మందికి పైగా కడుపునొప్పితో హాస్పిటల్ పాలు అయ్యారు అయినా ఇక్కడ ఉన్న స్థానిక అధికారులు మరియు అక్కడున్నటువంటి వార్డెన్ డిటిడిఓ గాని ఎవరూ పట్టించుకోనటువంటి పరిస్థితి అక్కడ విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. తక్షణమే సస్పెండ్ చేయాలని వారన్నారు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ నాయకులు రవి పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా మన్ననూరు గిరిజన బాలికల హాస్టల్ లో గురువారం రోజు ఫుడ్ పాయిజన్ కు గురై నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శుక్రవారం రోజు పరామర్శించారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మన్న నూర్ లోని గిరిజన బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కు కారణమైనటువంటి వార్డెన్ వంట మనుషులను తక్షణమే సస్పెండ్ చేయాలని అదేవిధంగా చికిత్స పొందుతున్న విద్యార్థులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు సత్యం విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు ఉన్నారు.

అచ్చంపేట రూరల్ : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, మన్ననూర్ లో గురువారం సంభవించిన ఫుడ్ పాయిజన్ ఘటనలో ముమ్మాటికి హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్య వైఖరి వల్లనే ఘటన కోరిందని తనను వెంటనే విధుల నుండి తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్యా నాయక్, జిల్లా గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాలను సీపీఐ(ఎం) బాధ్యులతో కలిసి సందర్శించి అక్కడ చదువు కుంటున్న విద్యార్థినిలతో గురువారం జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ : మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్టీ, ఎస్సీ బీసీ హాస్టల్లో ఎక్కడో ఒక చోట అనునిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, కలుషిత ఆహారం, భోజనాలు సరిగా పెట్టకపోవడం, మెనూ నూ సక్రమంగా అమలు కాకపోవడం ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అని ఆయన ఆరోపించారు. టీఎస్సీ మండల అధ్యక్షులు అంజనేయులు : . హాస్టల్లో సప్లై చేస్తున్న నిత్యవసర వస్తువులు ఎక్స్పైర్ అయిన వాటిని వాడటం వల్లనే విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయిందని వారు అన్నారు కార్యక్రమం లోసీపీఐ(ఎం) జిల్లా నాయకులు మల్లేష్, నిర్మల, గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ్, భాస్కర్, బి.ఎస్పీ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







ఉపాధి పనుల్లో అవకతవకలు జరగకుండా చూడాలి

నవతెలంగాణ - ఊరుకొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అడిషనల్ డిఆర్ డీఓ రాజేశ్వరి ఉన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఎంపీపీ బక్క రాధజంగయ్య అధ్యక్షతన, అడిషనల్ డిఆర్ డీఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విడత ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ మండల సభ ప్రజా వేదికలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు జనవరి 2022 నుండి మార్చి 2023వరకు జరిగిన పనులపై 2వ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అడిషనల్ డిఆర్ డీఓ రాజేశ్వరి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో సర్వే నివేదికలు వెల్లడిస్తుండగా అందులో జరిగిన అవకతవకలపై ఆమె స్పందిస్తూ మరోసారి తప్పులు జరిగితే క్షమించేది లేదని తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, వర్క్ ఫైల్స్ సరిగా లేవని, 20 నుండి 30% వరకు మొక్కలు చనిపోయాయని, రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేదని, సంతకాలు లేకుండా పేమెంట్లు చేశారని, వేలిముద్రలు పడకపోవడంతో కొందరికి డబ్బులు రాలేదని, జాబ్ కార్డులు అప్డేట్ చేయలేదని, రైతుల సంతకాలు తీసుకోలేదని, రోజువారి దివాస్ రిజిస్టర్ సైతం లేదని, ఈరోజు రెండు పేమెంట్లు చేశారని, సి ఎస్ ఆడిట్ నిర్వహించలేదని సర్వే నిర్వాహకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పలు సమస్యలపై అడిషనల్ డి ఆర్ డి ఓ రాజేశ్వరి స్పందిస్తూ.. బొమ్మరాజుపల్లి, గుండ్లగుంటపల్లి, మాదారం, రాచాలపల్లి, ఊరుకొండ ఈ ఐదు గ్రామాలలో తప్ప మిగిలిన 11 గ్రామపంచాయతీలో రికవరీ మరియు పెనాల్టీ మొత్తం కలిపి రూ. 22,620/- వేశారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ కలీంపాషా, అంబుర్స్ మెన్ జంగయ్య, ఎస్ ఆర్ పి స్వామి, ఎస్ క్యూ సి ఓ కృష్ణారావు, జే క్యు సి ఓ అరవింద్ రెడ్డి, విజిలెన్స్ సెల్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ నసీరుద్దీన్, ఎస్ టి ఎం సాయి జ్ఞాన్, ఏపీవో సురేష్, టి ఏ లు సుదర్శన్, రేణుక, రోజా, కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేష్, మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

బీజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన కేతావత్ దేవి అకస్మికంగా చనిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంజీవ, గొల్ల రాజు,బాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలో అతిపెద్ద గ్రామపంచాయతీ కల్వకోల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) పార్టీ కల్వకోల్ గ్రామ శాఖ కార్యదర్శి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీన కొల్లాపూర్ లో సీఎం కేసీఆర్ బహిరంగ సభలో ప్రకటించాలని ఆయన కోరారు. అతిపెద్ద గ్రామపంచాయతీగా కల్వకోల్ గ్రామానికి చుట్టూరా గ్రామాలు ఉన్న అన్ని అవకాశాలున్న గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ శివారు కూడా అణువుగా ఉందని అన్ని ఆఫీసులకు ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని, నూతన మండలం గా ప్రకటించి కల్వకోల్ గ్రామ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ప్రజల సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని సీఎం పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు పి రాముడు, ఎల్లయ్య ,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'టెట్' ప్రశాంతం



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గద్వాల పట్టణంలోని కృష్ణవేణి కళాశాల, ఎస్వీఎం కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంత మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ , బందోబస్తు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. మొత్తం 34 సెంటర్లలో జిల్లా నుంచి 13,255 అభ్యర్థులకు గాను ఉదయం పేపర్ అభ్యర్థులు 8052 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 7030 మంది హాజరయ్యారని, 1022 మంది అభ్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం పేపర్ కు 5203 అబ్యార్థులు పరీక్ష రాయల్సి ఉండగా 4825 మంది హాజరైయ్యారని , 378 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ పరీక్షలు సజావుగా జరిగినట్లు తెలిపారు. కలెక్టర్ తో పాటు ఎంఈఓ రాజు, చీఫ్ సూపరింటెండెంట్లు హనుమంతు రెడ్డి, నాగేశ్వర్ రావు , తహసీల్దారు కె. టి దొడ్డి సరితా రాణి తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని, హిందూ, ముస్లిం ఘర్షణలుగా చూపే మతోన్మాదుల కుట్రలను తిప్పికొడదాం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాల యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1946 నుంచి 1951 వరకు ఐదు సంవత్సరాలకు పైగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టుల నాయకత్వం లోనే ఈ పోరాటం జరిగిందని అన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు కోల్పోయారని , 3000 గ్రామాలను భూస్వాముల చెర నుంచి విముక్తి చేశారని, 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని పేర్కొన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర అని తెలిపారు. అంతటి మహోత్తరమైన చరిత్ర కలిగిన పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు వక్రీకరిస్తూ తమ పాత్రను అందులో జోడించి హిందూ,ముస్లింలకు జరిగిన ఘర్షణలుగా చూపే ప్రయత్నం చేస్తున్న వారి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడాలన్నారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈ నెల 10వ తేదీ ఐలమ్మ వర్ధంతి నుంచి మొదలుకొని 17వ తేదీ తెలంగాణ విలీన దినం వరకు వారం రోజులపాటు అన్ని గ్రామాలలో వారోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శితో పాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ , నాయకులు ఆంజనేయులు, బద్రి, కర్రెప్ప, సవరన్న తదితరులు పాల్గొన్నారు.



టెట్ విద్యార్థులకు భోజనం సౌకర్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి
- విద్యార్థుల పట్ల తనకున్న ఔదర్యాన్ని చాటుకున్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన టెట్ విద్యార్థులు



జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీ క్షకు హాజరైన విద్యార్థులకు కేసీఆర్ క్యాంటీన్ వద్ద విద్యార్థుల కోసం ప్రత్యే కంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంటీన్ దగ్గరకు చేరుకొని ప్రతి విద్యార్థి భోజనం చేసే విధంగా దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రాసిన అనంతరం మధ్యాహ్నం భోజనం చేసేందుకు విద్యార్థులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మధ్యా హ్న భోజన వసతి కల్పించిన ఎమ్మెల్యేకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. టెట్ పరీక్ష రాసి ఉపాధ్యాయ పరీక్షకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఇలా ంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని, ఎమ్మెల్యే మరోసారి గెలుపొంది ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో కలిసి క్యాంటీన్ దగ్గరనే భోజనం చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య , జిల్లా గ్రంథా లయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, జెడ్పీటీసీ రాజశేఖర్, సర్పంచ్, సిద్ధి రా మప్ప, గద్వాల మండల అధ్యక్షుడు రాముడు, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, డీ.ఆర్ శ్రీధర్, మోనేష్ మారోజు , నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న , రామకృష్ణ నాయుడు, అంజి సాగర్, లక్ష్మణ్, వీరేష్ , ఫయాజ్ పరశురాముడు, ఆనంద్, నవీన్ చారి, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గట్టు పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన రైతు బోయ శాంతన్న మరణించారు . ఆయన కుటుంబ సభ్యులకు భార్య జయమ్మ ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభు త్వం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధి రామప్ప, వార్డ్ నెంబర్ వెంకటేష్, గట్టు మం డల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆనంద్ , బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్,మురళి కృష్ణగౌడ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని , కనీస వేతనం రూ.26 వేలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ , రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు టీచర్లకు, ఐదు లక్షల ఆయాలకు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఫ్ల కార్డులు , నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు సీతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పైన ఆగస్టు 18న అంగన్వాడీ సంఘాలతో ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ , జెఎసి మీటింగ్ ఏర్పాటు చేసి అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు కొన్నింటి మీద నిర్దిష్టమైన హామీలు ఇచ్చి మిగిలిన వాటిని పరిశీలన చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆగస్టు 25న మంత్రి ఇచ్చిన హామీలకు భిన్నంగా అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు లక్ష, ఆయాలకు రూ.50,000 అని ఏకపక్షంగా ప్రకటన చేయడం తగదని, కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ, ఉద్యోగ భద్రత , ఆరోగ్య ప్రమాద బీమాపై ఎలాంటి ప్రకటన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ నెల 11 నుంచి సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలపై నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ , జిల్లా నాయకులు భువనేశ్వరి , సలోమి, నర్మదా , ఫరీదా , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం చెల్లించాలి

- ఆశా కార్యకర్తలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తలు కోరారు. శుక్రవారం జేసీకి, డీఎంహెచ్‌ఓకి సమ్మె నోటీసు అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా జేసీ శ్రీనివాసులు, డీఎంహెచ్ఓలకు ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు , ప్రమాద బీమా రూ.5 లక్షలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీ ఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు డ్రెస్ అలవెన్స్ , మెడికల్ కిట్టు, టీ ఏ, డీ ఏ లు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 25 నుంచి ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ, కార్యదర్శి సునీత , కోశాధికారి కాంతమ్మ సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనకు రూ. లక్ష విరాళం



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం లో మల్దకల్ మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డితో కలిసి రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటన్న, ఎంపీటీసీ జయమ్మ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు పరశురాముడు , వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తాగునీటికి కటకట..!

- పట్టించుకోని ప్రజాప్రతినిదులు, అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- నీటి ఎద్దడిని తీర్చాలని విద్యార్థుల వేడుకోలు



గట్టు : మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించింది. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత విద్యార్థులకు తాగడానికి నీరు లేక నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులకుపైగా విద్యను అభ్యసిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత తాగడానికి ,చేతులు, ప్లేట్లు కడుక్కోవడానికి నీళ్ల లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. పాఠశాల కాంపౌండ్ దాటి చుట్టుపక్కల ఉన్న హెూటల్లు , ఇండ్లు తదితర ప్రదేశాలలోని నల్లాల దగ్గర వచ్చి నీళ్ల తాగి చేతులు ప్లేట్లు కడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు ,ప్రజాప్రతినిధులు కానీ పాఠశాలల వైపు మాత్రం చూడడం లేదు. ఆగస్టు 15న, జనవరి 26న జెండా ఎగురవేయడానికి అధికారులు , ప్రజాప్రతినిధులు స్టేజిలపై మైకులు పట్టుకొని గొప్పలు చెబుతున్నా.. కనీసం పాఠశాలలో నీటి సమస్య తీర్చలేని పరిస్థితి. 500పైగా విద్యార్థులున్న ఈ పాఠశాలలో దాదాపు 150 మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేస్తుంటారు.. అది కూడా ఇతర గ్రామాలైన ఎల్లం దొడ్డి మల్లెంపల్లె , బలిగేరా గ్రామాలనుంచి వచ్చి విద్యార్థులు మాత్రమే భోజనం చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా అధికారులు పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పాఠశాల సందర్శించి పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు , స్థానికులు కోరుతున్నారు.

డీఈ కార్యాలయం పరిశీలన



గట్టు : మండలకేంద్రంలోనిమండల పరిషత్ వెనకాల ఉన్న పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంను ఎంపీపీ విజయ్ కుమార్ గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని, అక్కడి వర్కర్లకు సూచించారు. అంతేకాకుండా డీఈ కార్యాలయం గట్టు, కేటిదొడ్డి మండలాలకు ఉపయోగపడుతుందని వివరించారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



జోగులాంబ గద్వాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండవ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షా శిబిరంనుఎంఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇరవై తొమ్మిదేళ్ల సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి తమ పార్టీ ఎంపీలను పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు గళమెత్తే విధంగా చొరవ చూపాలని కోరారు. దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ పరశురాం మాదిగ,జిల్లా సీనియర్ నాయ కులు అయిజ అంజనేయులు మాదిగ,డి.మన్యం మాదిగ, రంజిత్, వంశీ, మార్లబీడు రమేష్, కర్రెన్న, తిరుమలేష్, అమృత్, రాధాకృష్ణ, నవీన్, తిమ్మోతి, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు పంటలపై ఆసక్తి..

- సకాలంలో కురియని వర్షాలు
- నీళ్లు పోసి పొగాకు మొక్కలు నాటుతున్న వైనం



ఉండవల్లి : మండలంలోని తక్కశిల గ్రామంలోని రైతు వెంకటేశ్వర్ రెడ్డి పొగాకు మొక్కలను నాటేందుకు పదును లేకపోవడంతో నీళ్ల పోసి మొక్కలను నాటిస్తున్నాడు. సకాలంలో వర్షాలు కురియక వాతావరణం అనుకూలించక పోవడంతో పొగాకు పంట తప్పా వేరే పంటకు అనుకూలంగా వాతావరణం లేదని ఈ ప్రాంత రైతులు భావించి పొగాకు సాగు కోసం ఆసక్తి కనబరుస్తున్నారు. వీఎస్ టీ ఐ టీ సీ కంపెనీలు పొగాకు విక్రయాల కోసం పోటీ పడుతుం డడంతో పొగాకు సాగుకు మొగ్గు చూపుస్తున్న పలువురు రైతులు పేర్కొంటున్నారు. రబీ సీజన్‌లో శనగ, పొగాకు తప్పా వేరే ప్రత్యామ్నాయ పంటలకు అనుకూలంగా వాతావరణం లేదని ముందస్తుగా పొగాకు సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. 2023 సంవత్సరం ఖరీఫ్‌లో ఆశించనంతగా వర్షాలు కురియకపోవడంతో నష్టాల్లోనే కురుకు పోయామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలకు సంఘీభావం ..



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం .. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర యేసన్న ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ దీక్షలు శుక్రవారం కొనసాగింది. ఎమ్మార్పీఎస్ దీక్షలకు ఎంపీపీ విజయ్ కుమార్ సంఘీ భావం తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెం బ్లీలో ఎస్సీ వర్గీకరణ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, అలాగే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిం చడం బీజేపీ నైతిక బాధ్యత అన్నారు. ఈ నెల 18 నుంచి 22వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బీజేపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ శిబిరంలో బలిగేరా మాజీ సర్పంచ్ సామెల్ , ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బందారి డేవిడ్ , ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చాగదోనే తిమ్మన్న ,కెటి దొడ్డి ఎమ్మార్పీఎస్ ఇంచార్జి జంబయ్య మాదిగ, గట్టు మండల ఉప అధ్యక్షులు గుర్రం నాగరాజు,రాజు బీమన్న, తిమ్మప్ప, భాస్కర్, చాగదోనే గ్రామ ఉప అధ్యక్షులు ఈదన్న ,అమోస్, ఆదాము, యేసు దావీదు తిమ్మప్ప ఆగస్టిన్ ప్రవీణ్ ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టీఎస్ఆర్టీసీ గద్వాల డిపో ఎదుట కార్మికులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ కార్మికులకు రావ లసిన 2017 , 2021పే స్కేళ్లను అమలు చేయ కుండా వాటి ఏరియర్స్ , డీఏ ఏరియర్స్‌ను ప్రస్తావి ంచకుండా 2013 పే స్కేల్ కు సంబంధి ంచిన బకా యిల బాండు పైనలపై ఏమాత్రం వివరించకుండా సీసీఎస్, ఎస్సార్ బీఎస్, ఎస్ బీ టీ కు సంబం ధించిన డబ్బులను చెల్లించ కుండా, రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను ఇవ్వకుండా ప్రభుత్వ విలీన ప్రక్రియను కొనసాగిస్తే కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం కార్మికులకు చేయాల్సిన పే స్కేల్‌ను అమలు చేసి ప్రభుత్వ విలీనం ప్రక్రియను కొనసాగించాలని కోరారు. ఏరి యర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నా యకులు పరమేశ్వరయ్య, కేఎస్ రావు, భాస్కర్ వెంకటయ్య, పుల్లయ్య పుల్లారు రాములు, నాగేశ్వరమ్మ భవ్య ఎన్‌కే మూర్తి, అయిజ వెంకటేష్, కిరణ్, విజయ భాస్కర్, గిరిరాజు, సూరిబాబు, రాజసరస్వతి, నరసింహ, రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో..
గుర్తుతెలియ వ్యక్తి మృతి



ఉండవల్లి : అలంపూర్ చౌరస్తా సమీపంలో ఏ బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో లారీ ఢీకొని.. గుర్తుతెలియని వ్యక్తి అక్కడక్కడే మృతి చెందాడు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం .. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ ఇంతవరకు తెలియకపోవడంతో రాఘవేంద్ర రైస్ మిల్ యజమాని ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు ఆచూకీ కోసం ఉండవెల్లి పోలీస్ స్టేషన్ సంప్రదించాలని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించడం తగదు

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు



నవతెలంగాణ - జోగులాంబ

సాయుధ పోరాటంతో సంబంధం లేని పార్టీలు చరిత్రను వక్రీకరిస్తు విమోచన దినం అంటూ జరుపుకోవడం విడ్డూరంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు అన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాలకు సంబంధించి జిల్లా కేంద్రంలో ని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల17న గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవన్‌లో సదస్సు ఉంటుందని, అలాగే హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఉంటుందని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగె జిల్లాలో వారం రోజుల పాటు సాయుధ పోరాట దినోత్సవాలను ఘనంగా జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న కాశిం, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, నరేష్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
శనివారం 16 సెప్టెంబర్ 2023

గణేష్ మండప ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి : ఎస్ఐ



నర్వ : వినాయక చవితి పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు కచ్చితంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై సీహెచ్ కుర్మయ్య సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీసులకు సమాచారం ఉండేందుకు ప్రత్యేక వెబ్ సైట్ లో దరఖాస్తును చేసుకోవాలన్నారు. ఈ నెల 18 న నాయక ప్రతిష్టాపన నుంచి 28న నిమజ్జనం వరకు వినాయక చవితి ఉత్సవా లను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజల శాంతి, భద్రతలు, పజల క్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని వినాయకుని విగ్రహ మండప నిర్వాహకులు తమ తమ వినాయక మండలి కార్యనిర్వాహక బృందం వివరాలు కింద తెలుపబడిన వెబ్సైటు లింక్‌ను ఉపయోగించి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. https: policeportal.tsp olice.gov.in/index.htm ఇట్టి ఆన్లైన్‌లో నమోదు ప్రక్రియను ఈ నెల తేది:18.09.2023 లోపు పూర్తి చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.

అథ్లెటిక్స్‌లో మాంటిస్సోరి విద్యార్థి ప్రతిభ



అలంపూర్ : అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీశాంత్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యాడు. ఈ నెల 14 జోగులాంబ గద్వాల జిల్లాలోని స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి సెప్టెంబర్ 24న కరీంనగర్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివ నాయుడు శుక్రవారం తెలి పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కె. ఎస్. వీ. రవి ప్రకాశ్ , రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో ఎంపికైన శ్రీశాంత్‌ను అభినందించారు. అథ్లెటిక్స్ కు ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందనలు తెలిపారు.

ఓటర్ జాబితాను పారదర్శికంగా సిద్ధం చేయాలి

• జిల్లా ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతినాయక్



నారాయణపేటటౌన్ : ఓటర్ జాబితాను వందశాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలో పర్యటించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఓటర్ నమోదు ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఎంతమంది బీ ఎల్ ఓ లు, సూపర్వైజర్ లు పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించేది ఓటు హక్కు మాత్రమేనని అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2023 ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించి ఓటరు నమోదు వందశాతం సక్రమంగా జరిగేలా భాగస్వాములు కావాలని సూచించారు. ఒకేసారి ఇచ్చే బల్క్ అప్లికేషన్లను ఎట్టి పరిస్థితులలో అనుమతించకూడదని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు.ఓటర్ జాబితాలోని ఎవరైన పేరు తొలగింపునకు అవసరమైన రుజువు పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. స్థానిక రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఓటరు జాబితా లో చేర్పు మార్పులపై సరైన సమాచారం ఇచ్చి అధికారులకు బీఎల్‌ఓ లకు ఎన్నికల కమిషన్ తన ప్రక్రియను అంతా పారదర్శకంగా ఉంచుతుందని జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఓటరు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 19వ తేదీ వరకు మాత్రమే సమయం ఉన్నందున అర్హత ఉన్న వారు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నారాయణ పేట నియోజకవర్గ పరిధిలో లోని 90వ పోలింగ్ స్టేషన్ ఇందుకు సమాధానం ఇచ్చిన బీఎల్.ఓలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే చేసి 18 సంవత్సరాలు నిండిన యువతను కొత్తగా వివాహమై వచ్చిన వారిని విద్యార్థులను ఎప్పటికప్పుడు కలుసుకొని సంబంధించిన ఫారంలు నమోదు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి ఫోన్ నంబర్ల ద్వారా వారిని సంప్రదిస్తున్నామని తహసీల్దార్లు వివరించారు. జిల్లా మారుమూల ప్రాంతాల పోలింగ్ స్టేషన లలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు గ్రామాల్లో పౌరులు అందుబాటులో ఉంటా రని, ఆ సమయంలో విచారణలు చేయాలని కోరారు . ఈ సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా లో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలు కలుపుకొని 554 పోలింగ్ స్టేషన్ ఉన్నాయని, 554మంది బి ఎల్ ఓ లు, 55 బీ ఎల్ ఓ సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు లక్ష్యంతో క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐదు కిలోమీటర్ల పరుగు తోపాటు కళాశాలలో 18 ఏళ్ల నిండిన యువతకు అవగాహన కల్పించడానికి తనతో పాటు జిల్లా అధికారులకు అందరికి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. స్వయం సహాయక బృందాలచే అవగాహన కల్పిస్తూ చైతన్య పరచటానికి రంగోలి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్నారని ధ్రువీకరణ ఇచ్చే బాధ్యతను సంబంధిత అధికారులపై ఉంచామని పేర్కొన్నారు. మొబైల్, ఈవీఎం మిషన్‌లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఈవీఎం మిషన్ పై అవగహన కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారుల చే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఆర్డీఓ రామ చందర్ నియోజకవర్గంలోని తహసీల్దారులు, నాయబ్ తహసీల్దారులు, బీఎల్వోలు, బీఎల్వోల సూపర్వైజర్లు, ఏఓ కలెక్టరేట్ నర్సింగ్ రావు, సి సెక్షన్ సూపరింటెండెంట్ సయ్యద్ ఉమార్ పాషా , వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల భారీ ర్యాలీ, మానవహారం



నారాయణపేటటౌన్ : తమను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ పార్కు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్వాడీలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్, పేట పట్టణ బీజేపీ నాయకులు న్యాయవాది రఘువీర్ యాదవ్ మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు తమ బతుకు కోసం పోరాటం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంత్య క్రియలకు ఖర్చు సంబంధించిన సర్క్యులర్ జారీ చేయడం విషాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి తేలుస్తోంది అంగన్వాడీలపై ప్రభుత్వం ఎంత ప్రేమ ఉందోనని, సుప్రీంకోర్టును అనుసరించి గ్రాట్యువిటీని అమలు చేయాలని , రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసి ఉన్న అంగన్వాడీ కేంద్రాలపై ప్రభుత్వమే దాడులకు పాల్పడడం అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగుల గొట్టడం హేయమైన చర్య అని అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల గొడు తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . అంతకుముందు మునిసిపల్ పార్క్ దగ్గర జరిగిన ధర్నాలో బహు జన సమాజ్ వాదీ పార్టీ పేట నియోజకవర్గం నాయకులు బోదిగెల శ్రీనివా సులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఇందిరా, సావిత్ర ,చక్రవేణి, సుజాత, యశోద , 200 మంది పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు టీడీపీ మద్దతు ..



నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అంగన్వాడీలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కందన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జోషి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, టీడీపీ నాయకులు మొగులప్ప, మాజీ ఎంపీపీ కనకప్ప,మండల అధ్యక్షులు తిమ్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డీ. రఘు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 18వేలు చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్



నారాయణపేటటౌన్ : తమకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెను చేయనున్నామని ఆశా కార్యకర్తలు శుక్రవారం డీఎంహెచ్‌ఓ శైలజకు సమ్మె నోటీస్ సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి మాట్లాడుతూ పారితోషికం పేరుతో ఆశాలను శ్రమ దోపిడీ కి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పారితోషికం రద్దుచేసి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దస్తమ్మ నరసమ్మ పద్మావతి, లక్ష్మీ ,నిర్మల , రాణి తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



ధరూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన్ చెర్రీలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలి రేవతి సొంత ఖర్చులతో సిమెంటు బ్రిక్స్ తో శుక్రవారం ప్రహరీ నిర్మాణం కోసం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రధానోపాధ్యాయురాలు రేవతి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎల్కూర్ రామన్న, రాజు, సత్యన్న, ఉపాధ్యాయులు కిషోర్ చంద్ర, నీళావతి తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన విజయవంతం

మగనూర్ : మక్తల్‌లోని ద్వారక ఫంక్షన్ హాల్లో శుక్రవారం మాదాసి కురువల సింహ గర్జన దాదాపు పదివేల మంది మాదాసి కురువలు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ కురువ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో కురువల ఓట్లు 50వేల పైచిలుకు ఉన్నాయని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కురువల ఓటు చాలా కీలకమని, అభ్యర్థుల విజయాన్ని తారుమారు చేయగల శక్తి మక్తల్ నియోజకవర్గం కురువలకుందని పేర్కొన్నారు. కురువలను చిన్నచూపు చూడకుండా మాదాసి కురువ, మాదాసి కురువ కుల పత్రాల జారీకై కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్, కేసీఆర్, మంత్రులు కుల పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కురువలందరూ కలిసికట్టుగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడం ఖాయమని అన్నారు.



అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



నర్వ : ఆయా గ్రామాల్లో ప్రారంభించిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జయ రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ప్రారంభించిన పనులను పూర్తిచేసిన బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలిసిందని, తక్షణమే పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయం సమీపిస్తుందని ప్రారంభించిన వివిధ రకాల పనులను తక్షణమే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు గత మూడు నెలలలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో పీ. సుదర్శన్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ..



నర్వ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. నర్వ మండల కేంద్రంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణానికి కానుకగా తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అరవింద్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. పనులను త్వరగా పూర్తి చేసి గ్రామపంచాయతీ భవనాన్ని వాడుకలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నయ్య, మండల నాయకులు కిరణ్ ప్రకాష్ రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, డీ శంకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ , ప్రైవేట్ అప్పులన్నింటినీ రద్దు చేయాలి

• అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు



ఊట్కూర్ : రైతులు తీసుకున్న బ్యాంక్ , ప్రైవేట్ అప్పులన్నింటినీ రద్దు చేయాలని ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు సలీం జిల్లా నాయకులు బాబు చెన్నప్ప , కనకారాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దపోర్ల గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సాధారణసభలో రైతు కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానాల వల్ల రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు పురుగుమందులు యంత్ర పరికరాలు సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసిందన్నారు. ఫలితంగా అన్నింటి ధరలు నాలుగు రెట్లు పెరిగాయని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధానమంత్రి మోడీ మాటలు కార్పొరేట్ శక్తులకి మేలు అయ్యిందన్నారు. ప్రత్యేక పంటలపై అతివృష్టి.. అనావృష్టి.. చీడపీడలు వల్ల తీవ్రంగా నష్టపోయి అప్పులు మిగిలి రుణగ్రస్తులుగానే ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రైవేటులలో రైతులు తీసుకున్న అప్పులన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా ఎస్.కె ఎం మరో రైతు ఉద్యమాన్ని చేపట్టనున్నామన్నారు రైతులు వ్యవసాయ కార్మికులు తమ హక్కుల సాధనకై రైతులు కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకొని ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. మద్దతుగా ఈ జనరల్ బాడీ సమావేశంలో బి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కిరణ్, సుశాంత్, బీ ఓ సి జిల్లా నాయకులు కే కృష్ణయ్య మాట్లాడారు అనంతరం నూతనంగా ఏఐపీకేఎస్, ఏ ఐ పి కే ఎం ఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగినది. ఎ ఐపీ కె ఎస్ గ్రామ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా మామిడి చెట్ల నరసింహులు బుడ్డ కిష్టప్ప ప్రధాన కార్యదర్శిగా కొండగట్టు అంజప్ప, సహాయ కార్యదర్శిగా వడ్డే మహదేవ్,. కురుమయ్య, కోశాధికారిగా కావలి మహదేవ్, ఏడు మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఏఐపీకేఎంఎస్ గ్రామ అధ్యక్షులుగా కురువ లింగప్ప ఉపాధ్యక్షులుగా వడ్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల తిప్పయ్య సహాయ కార్యదర్శిగా గుడిసె రాజు కోశాధికారిగా కొత్త గుడిసె రాజు 8 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రైతులు , కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి.. మాజీ సర్పంచ్, గ్రామస్తులు

• పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో మండలంలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ కతాలప్ప 30 మంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో కట్టామీది ఆంజనప్ప, నాగరాజు, డ్రైవర్ నరసింహులు, మండ్ల శరనప్ప,కురువ పెద్ద మల్లేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమరావాయి కృష్ణారెడ్డి, ఆనంద్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గార్లపాడు మల్లేష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణపతి ని పూజిద్దాం.. పర్యావరణం కాపాడుకుందాం

• ముశ్రీఫాలో ఎర్త్ క్లబ్ విద్యార్థుల ప్రతిజ్ఞ

కోస్గి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి గణపతులను పూజించి పర్యావరణం కాపాడుకుందామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ క్లబ్ (యువ పుడమి నాయకుల సమూహం) ఆధ్వర్యములో మట్టి వినాయకుల ఆవశ్యకత -విగ్రహాల తయారీ..అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎర్త్ క్లబ్ సమన్వయ కర్త వార్ల మల్లేశం మాట్లాతూ ప్రమాదకర విషపూరిత రంగులతో ఎంతో ఆకర్షణయంగా తయారు చేసి అమ్ముతున్న వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నదని అన్నారు. కృతిమ రంగుల వినాయకులను చెరువులు కుంటలు వంటి జలవనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం, నేల కాలుష్యం అవుతున్నదని అన్నారు. సాంప్రదాయబద్ధంగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో వినాయక చవితి వేడుకలు పర్యావరణహితంగా చేసుకోవచ్చని సూచించారు. అనంతరం రంగులతో కూడిన వినాయక విగ్రహాల తయారీ ఉపయోగించే రంగుల్లో వాడి విషపూరితర రసయనాల పై గల పలు వీడియోలను విద్యార్థులు తిలకించారు. మట్టి వినాయక విగ్రహాల తయారీ పద్ధతిని నేర్చుకుని స్వయంగా విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణహితంగా పూజ చేసుకొనే రీతిని, అలంకరణాల పద్ధతులను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రకృతి రక్షణ కోసం బంకమట్టి తో తయారు చేసిన విగ్రహాలని పండుగ వేడుకలలో ఉపయోగిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ క్లబ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్లు నమోదు చేసుకోవాలి : జెడ్పీ సీఈఓ



ఊట్కూర్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని జెడ్పీసీఈఓ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉట్కూరులోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా రంగవల్లి కార్యక్రమం నిర్వహించారు. మహిళల చేత ఓటర్లకు చైతన్య పరిచే విధంగా ముగ్గులు వేయించారు. ముగ్గులు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జెడ్పీసీఈఓ జ్యోతి పరిశీలించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటుహక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు మహిళలు ఓటింగ్‌లోఎక్కువ శాతం పాల్గొనాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్ , స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి , ఉట్కూర్ పంచాయతీ కార్యదర్శి , సోమారెడ్డి వివిధ శాఖల అధికారులు , సిబ్బంది , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు.. లిటిల్ స్టార్స్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ విద్యార్థులు ఏ. జస్వంత్ ముదిరాజ్, నందకిషోర్, భాస్కర్ విద్యార్థులు పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం వలన పాఠశాల కరస్పాండెంట్ పీ. ఉమా మనోహర్ గౌడ్, ప్రిన్సిపాల్ సాయిలు, టీచర్లు రేణుక, వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్ , పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.